సోదరభావానికి ప్రతీక రంజాన్ ..

మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు.. హాజరైన ఎమ్మెల్యేలు, పలువురు నేతలు

మేడ్చల్ జోన్ బృందం, ఏప్రిల్ 11 : మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. సుదీర్ఘ ఉపవాస దీక్ష విరమణ తర్వాత పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి, ఈద్గాల వద్దకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు కౌగిలించుకొని, పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బంధువులు, మిత్రులను ఇంటికి పిలిపించి, సంప్రదాయ వంటకాల రుచి చూపించారు.

● పోచారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, చైర్మన్ కొండల్‌రెడ్డిలు కోఆప్షన్ సభ్యుడు అక్రం అలీ ఇంటికి, ఘట్‌కేసర్‌లో ముస్లిం నాయకుడు మహమ్మద్ ఖయ్యూం ఇంటికి జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్‌లు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కీసర, రాంపల్లిదాయర, గోధుమకుంట, చీర్యాల్, తిమ్మాయిపల్లి, యాద్గార్‌పల్లి తదితర గ్రామాల్లోని ముస్లిం సోదరులు వారి గ్రామాల్లోని మసీదులో ప్రార్థనలు చేశారు.

అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటా..

కాప్రా, ఏప్రిల్ 11: కాప్రాలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాప్రా ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదరభావానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. పేద ముస్లింలతోపాటు అన్నివర్గాల ప్రజలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈద్గామైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు కాప్రా, ఏఎస్‌రావునగర్, ఎల్లారెడ్డిగూడ, సైనిక్‌పురి తదితర ప్రాంతాల నుంచి భారీగా ముస్లిం సోదరులు హాజరయ్యారు. వీరికి మంచినీటిని బీఆర్ఎస్ యువ నాయకుడు శివ మిత్ర బృందం, పలు స్వచ్ఛంద సంస్థలు అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా మేడ్చల్‌లో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

మల్కాజిగిరి నియోజకవర్గంలో..

మల్కాజిగిరి, ఏప్రిల్ 11: మల్కాజిగిరి నియోజకవర్గంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్వాల్ సర్కిల్‌లోని ఈద్గావద్ద జరిగిన ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌మోసిన్ తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం పరశు రాంరెడ్డి, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, పుదారి రాజేష్‌కన్న, జేఏసీ వెంకన్న, డోలి రమేశ్, పరమేశ్, రాజు, మల్లేశ్, యాదగిరి, అరుణ్, సందీప్, అతిక్, రహమత్, జావిద్, ఆరీఫ్, అమీనుద్దీన్, మల్లికార్జున్ గౌడ్, చిన్నాయాదవ్, ఇబ్రహీం, ఉస్మాన్, భాగ్యనంద రావు, శైలేందర్, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ , నారపల్లిలో కోఆప్షన్ సభ్యుడు అక్రంఅలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి

అల్వాల్ సర్కిల్, బొల్లారంలోని ఈద్గాలో..

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్, ఏప్రిల్ 11 : ఉప్పల్ శిల్పారామంలో గురువారం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈమేరకు కరుణశ్రీ శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. మూషిక వాహన, వినాయక కౌతం, బ్రహ్మాంజలి, రామాయణ శబ్దం, రామదాసు కీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, జతిస్వరం, తరంగం, తిల్లాన, మంగళం అంశాలలో ప్రదర్శనలు చేపట్టారు. కళాకారుల నృత్యప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అశ్రిత, అన్విక, చిన్మయి, శాన్వి, మాన్విత, పర్ణిక, సుధీక్ష, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని నిరసన

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, ఏప్రిల్ 11 : ఉప్పల్ ఆదర్శనగర్, వెంకటేశ్వరకాలనీల్లో నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు నీటి సరఫరా సరిగ్గా రావడంలేదని, లోప్రెషర్‌తో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఖాళీ బిందెలు, డబ్బాలతో నిరసన తెలియజేశారు. అధికారులకు సమస్యలు తెలియజేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి బిల్లులు వసూలు చేసే అధికారులు, నీటి సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

కాప్రా ఈద్గా మైదానంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బద్రుద్దీన్, తదితరులు

అల్వాల్ సర్కిల్‌లో ముస్లిం సోదరులతో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు చెబుతున్న పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి

జవహర్‌నగర్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

బీసీని ముఖ్యమంత్రి చేసుకోవాలి

అదే మన నినాదం కావాలి..

మహాత్మా జ్యోతిబాపూలే జయంతిలో వక్తలు

హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 11: 'దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు.. కాని ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ ఆ పదవికి నోచుకోలేదు.. ఇక బీసీ ముఖ్యమంత్రే మన నినాదం కావాలని' అని వక్తలు స్పష్టం చేశారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశరయ్య భవన్ ఆడిటోరియంలో నిర్వహణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన పూలే జయంతి జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారి, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్‌తో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలోనే దేశంలో సమగ్ర కులగణన నిర్వహిస్తామని స్పష్టంగా పొందుపర్చిందన్నారు. ఇప్పటికే బీసీ కులగణన కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, అందుకు రూ.150 కోట్లు వెచ్చిస్తూ జీవో జారీ చేశామని గుర్తుచేశారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పూలే విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయాలన్నారు. నేతలు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, నవీన్‌యాదవ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, వేముల వెంకటేశం, శ్యామ్‌కుర్మ పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

చలివేంద్రం ప్రారంభం..

రామంతాపూర్, ఏప్రిల్ 11 : రామంతాపూర్ సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎండలు విపరీతంగా పెరిగాయని.. ప్రజలు చలి వేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని జగదీశ్, బుర్రా మహేందర్ ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి దేవాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

చిలుకానగర్ డివిజన్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉప్పల్, ఏప్రిల్ 11 : చిలుకానగర్ డివిజన్‌లోని ఫిస్తాహౌజ్ సమీపంలో ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌లు హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం సేవలు అందించేవారికి తమవంతు తోడ్పాటు ఉంటుందన్నారు. చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగ్‌రావు, ఏదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, ఆకుల మహేందర్, శ్రీనివాస్, నిరంజన్, రామాంజనేయులు, కిశోర్, శ్యామ్, బాలు, పాపిరెడ్డి పాల్గొన్నారు.

ఇందిరానగర్ కాలనీ ముఖద్వారం ప్రారంభం

మల్లాపూర్, ఏప్రిల్ 11 : మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీ ముఖద్వారం (ఆర్చి)ను గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

ఉప్పల్, ఏప్రిల్ 11 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్‌లో దివంగత కాంగ్రెస్ నేత షేక్ బుడెసాహేబ్ తనయుడు టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మదర్‌వలీ పారిశుధ్య కార్మికులు, పేద మహిళలకు దుస్తులు అందించారు. ఈకార్యక్రమానికి ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి హాజరైనారు ఈ కార్యక్రమంలో బొట్టు రాజేశ్, సుధాకర్‌రెడ్డి, ఎండీ రఫీక్, చరణ్‌కౌశిక్, బూర్గుల రమేశ్, కొంపెల్లి బాలరాజు, ఆవులగడ్డ శ్రీనివాస్, బూర్గుల వేణు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన నేతలు

ఉప్పల్, ఏప్రిల్ 11 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని గురువారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు కలిశారు. ఈమేరకు పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి అత్యధికంగా ఓట్లు వచ్చేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి, రాఘవరెడ్డి, నాగరాజు, రాజేందర్‌రెడ్డి, ప్రవీణ్, కాశీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

పలు ప్రాంతాల్లో పూలేకు ఘన నివాళి .. పాల్గొన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు

గౌతంనగర్ డివిజన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సైనిక్‌పురి చౌరస్తాలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

మేడ్చల్/జవహర్‌నగర్/బోడుప్పల్, ఏప్రిల్ 11 : సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతిని గురువారం మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని, అక్షరాస్యత పెంపునకు ఎంతగానో కృషి చేశారన్నారు. సామాజికంగా ఎదగాలంటే చదువు అవసరమని, నిరుపేదల జీవితాల్లోకి వెలుగులు ప్రసరించాలంటే చదువు ఒక్కటే మార్గమని ఉద్బోధించారు. ఈ దిశగా ఆయన కృషి, పేదల బతుకుల్లోని చీకట్లను తొలగించారన్నారు. సామాజిక దురాచారాలు అంటరానితనం, బాల్యవివాహాలపై పోరాటం చేశారన్నారు.

● మేడ్చల్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన పూలే జయంతిలో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజినీరు స్నేహలత, డిపో సిబ్బంది పాల్గొన్నారు. బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య, శివగౌడ్, ప్రణయ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సు రేందర్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ శాంతి పాల్గొనగా, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ మేయర్ కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, కొండల్ ముదిరాజ్,వెంకటేశ్,పద్మారావు హాజరయ్యారు.

ఉప్పల్ నియోజకవర్గంలో..

కాప్రా, ఏప్రిల్ 11: ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

● కాప్రా సైనిక్‌పురి చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను తిరుపతయ్య సేవా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక ప్రతినిధులు మల్లేశ్ వంశరాజ్, యాటభాస్కర్, పెంచాల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజు, బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, పావనీ మణిపాల్‌రెడ్డి , సహా వివిధపార్టీల నాయకులు విచ్చేసి జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తితరుపతయ్య సేవా ఆర్గనైజేషన్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి , మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో యూత్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

నాచారంలో..

ఉప్పల్, ఏప్రిల్ 11 : నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం నాచారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అంపాల పద్మారెడ్డి, జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవి కాంత్, అనితారెడ్డి, చంద్రమౌళి, శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మంజువాణి, అరుణ, శేఖర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

● చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్, ఏదుల్ల కొండల్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్,ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రామంతాపూర్‌లోని పలు ప్రాంతాలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి కార్పొరేటర్ బండారు శ్రీవా ణి వెంకటరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముత్తినేని జగదీశ్, రేవు నర్సింహ, నారాయణదాసు, సంతోష్‌గుప్తా, సుధా, నిరంజన్‌గౌడ్, బీరప్ప, బాలాజీ, వేణు, పర్వతాలు పాల్గొన్నారు.

● రామంతాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం రామంతాపూర్‌లో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. అనంతర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్‌సాగర్, జగదీశ్, రాజు, నర్సింహ, లక్ష్మణ్, సురేశ్, చంద్రం, బీబీ, రవి, మురళి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో..

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 11: మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గౌతంనగర్ డివిజన్‌లో ఆయన విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురా ంరెడ్డి, జేపీసీ వెంకన్న, చిన్నయాదవ్, మేకల రాముయాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్వాల్ డివిజన్‌లో..

మల్కాజిగిరి, ఏప్రిల్ 11: అల్వాల్ డివిజన్‌లో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డితోపాటు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డోలి రమేశ్, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



మేడ్చల్, మల్కాజిగిరి కోర్టు ఆవరణలోని మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్

బోడుప్పల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

వాహనాలు చోరీ.. యువకుడు అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 11: ద్విచక్రవాహనాలు చోరీచేసి తప్పించుకు తిరుగుతున్న ఓ యువకుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బసవకల్యాణ్‌కు చెందిన మిథున్ పటేల్(28) నగరానికి వచ్చి మల్కాజిగిరిలో ఉంటూ.. ఫ్రూట్ షాపులో పనిచేస్తున్నాడు. వ్యసనాలకు బానిసై డబ్బు సరిపోకపోవడంతో చోరీలు చేస్తున్నాడు. కాగా.. గురువారం మౌలాలి జెడ్‌టీఎస్ చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన వాహనాన్నిఅపి ప్రశ్నించగా బైక్‌ల చోరీ విషయం బయటపడింది. అతడి నుంచి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని,రిమాండ్‌కు తరలించారు.

గంజాయి స్వాధీనం

మేడ్చల్, ఏప్రిల్ 11 : గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ పోలీసులు గురువారం మేడ్చల్ మండలంలోని రేకుల బావి వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కూలీ పనులు నిర్వహించే ఒడిశా రాష్ట్రానికి చెందిన గిరిదారి, సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన డెలివరి బాయ్‌గా పనిచేసే రోహిత్‌కుమార్‌లను తనిఖీ చేయగా బ్యాగులో రెండు కిలోల గంజాయి లభించింది. వారిని అదుపులోకి తీసుకొని, ఒక సెల్‌ఫోన్, తూకం యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మేడ్చల్ పోలీస్‌లకు అప్పగించారు. ఈ మేరకు వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బీజేపీలో చేరిక..

కీసర, ఏప్రిల్ 11: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో కీసరకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. గురువారం కీసరలో జరిగిన కార్యక్రమంలో కీసరకు చెందిన రామిడి రాజశేఖర్‌రెడ్డి, మల్లేశ్, పోచయ్య, మచ్చాని కృష్ణయాదవ్, కొండల్, తంగళ్లపల్లి కృష్ణ, మహేశ్, రవి, నర్సింహతో పాటు పలువురు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వెంకట్‌రెడ్డి, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.